
దేవరకొండలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సతీమణి శ్యామలారవీంద్రకుమార్

## కేసీఆర్ బీమాతో ఇంటింటికి ధీమా

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సతీమణి శ్యామలారవీంద్రకుమార్

దేవరకొండ, నవంబర్ 22: కేసీఆర్ బీమాతో ఇంటింటికి ధీమా అని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సతీమణి శ్యామలారవీంద్రకుమార్ అన్నారు. బుధవారం దేవరకొండలోని పలు వార్డులో ఇంటింటికి తిరుగుతూ ఆప్యాయంగా పలకరిస్తూ మహిళలతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమం రెండు కండ్లలా చూస్తూ పరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. దేవరకొండ మున్సిపాల్టీని అన్నిరంగాల్లో అభివృద్ధి పనులు చేపట్టిన బీఆర్ఎస్ పార్టీకే ఓటేయాలని ఆమె కోరారు. రైతులకు కోతలు లేని 24గంటల కరెంటు అందించినది సీఎం కేసీఆర్ అని ఆమె గుర్తు చేశారు. తెల్లకార్డు వున్న 93 లక్షల లబ్ధి దారులకు ఐదు లక్షల బీమా వర్తింప చేయనున్నట్లు ఆమె తెలిపారు. కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో చేరిపల్లి విజయలక్ష్మి, పొట్ట మధు, జాని బాబ, మహిళలున్నారు.

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం: కిషన్‌నాయక్

నేరెడుగొమ్ము(చందంపేట), నవంబర్ 22: తెలంగాణ రాష్ట్రాభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్‌నాయక్ అన్నారు. బుధవారం నేరెడుగొమ్ము మండలంలోని కేతేపల్లికి చెందిన 65మంది ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలోని బీఆర్ఎస్‌లోకి చేరారు. గులాబీ కండువాలు ఎమ్మెల్యే రవీంద్రకుమార్, కిషన్‌నాయక్ బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు.

### బీఆర్ఎస్‌ను గెలిపించాలి

చందంపేట: బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను అధిక మెజార్టీతో గెపించాలని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు యాసాని రాజవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం పోల్యానాయక్‌తండాకు చెందిన 10 కుటుంబాలు ఆయన సమక్షంలోని బీఆర్ఎస్‌లోకి చేరాయి. వారికి గులాబీ కండువాలు కప్పి యాసాని బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఇస్లావత్ శ్రీను, మల్లేశ్, రాంలాల్, వెంకట్, శంకర్, మున్నయ్యయాదవ్, ఎంపీటీసీ సునీతాబాలవర్ధిరాజు, బాలు పాల్గొన్నారు.


పోల్యానాయక్‌తండాలో బీఆర్ఎస్‌లోకి చేరిన నాయకులు

# రైతుల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం

- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్
- అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి చేరికలు

దేవరకొండ, నవంబర్ 22: రైతుల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యమని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అనారు. బుధవారం ఎమ్మెల్యే నివాసంలో మండలంలోని పెద్దతండాలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన 30 కుటుంబాలు, దేవరకొండ పట్టణానికి చెందిన 40 కుటుంబాలు, చందంపేట మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన మరో 20 కుటుంబాలు బీఆర్ఎస్‌లోకి చేరాయి. వారికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే రవీంద్రకుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లోకి చేతున్నారని తెలిపారు. గత పాలకులు రైతులకు కరెంటు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేసినట్లు చెప్పారు. రైతులకు 24 గంటల కరెంటు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని అన్నారు. మూడో సారి కేసీఆర్ ముఖ్యమంత్రి కాగానే రైతుబంధు రూ.16వేలకు పెంచుతున్నట్లు వారు పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు అవుతున్నాయని చెప్పారు. నియోజకవర్గం అన్ని రంగాల్లో ప్రగతి పథంలో పయనిస్తుందని తెలిపారు. దేవరకొండ ఖిల్లాపై గులాబీ జెండా ఎగురడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్‌నాయక్, నీల రవికుమార్, ఏర్పుల గోవింద్‌యాదవ్, రమావత్ రమేష్, ముత్యాల సర్వయ్య, పిఏసిఎస్ వైస్ చైర్మెన్ ఉమేందర్‌నాయక్, సత్తయ్య, రమావత్ కిష్టు, శంకర్, అంకూరి ముత్యాలు, అంజనేయులు, సుగుణమ్మ, లతిత తదితరులున్నారు.


దేవరకొండలో ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

## దేవరకొండ ఖిల్లాపై మళ్లీ గులాబీ జెండా ఎగరడం ఖాయం

- ఎమ్మెలే రవీంద్రకుమార్

దేవరకొండ, నవంబర్ 22: దేవరకొండ ఖిల్లాపై గులాబీ జెండా ఎగరడం ఖాయం అని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ధీమా వ్యక్తం వ్యక్తం చేశారు. బుధవారం పట్టణంలోని 16వ వార్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్ మాట్లాడారు. సీఎం కేసీఆర్‌కు వ్యతిరేకంగా ఏకమవుతున్న శత్రువు నాటకాలకు ఈ రోజుల పాటు ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ శ్రేణులు తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందించే పథకాలు, మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించే బాధ్యత కార్యకర్తలపై ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పే మాటలు నీటి మూటలే అని ఎద్దేవా చేశారు. సీఎం కేసీఆర్ చెప్పే హామీలు అమలుపర్చిన నాయకుడు అని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ గుర్తు చేశారు. కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కాగానే ఇప్పుడున్న పథకాలతో పాటు మరెన్నో సంక్షేమ పథకాలు అమలుపర్చనున్నట్లు ఆయన తెలిపారు. దేవరకొండలో కారు గుర్తుకు ఓటేసి తనను అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రహత్‌అలీ, నీల రవికుమార్, బురాన్, తౌఫిక్ ఖాద్రి, వెంకటయ్య, జానీబాబ, ఆప్రోజ్ ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

# సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి

- బీఆర్ఎస్ పార్టీ నాయకులు
- ఎమ్మెల్యే రవీంద్రకుమార్ గెలుపు కోసం విస్తృత ప్రచారం

కొండమల్లేపల్లి, నవంబర్ 22: సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, మండల రైతుబంధు అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, జడ్పీటీసీ సలహాదారుడు యుగేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం కొండమల్లేపల్లి పట్టణంలోని 8,9,10 వార్డులలో ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలనికోరారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎలిమినేటి సాయి, రమావత్ దీప్లానాయక్, రమావత్ రూప్లనాయక్, సునీతాజవహర్‌లాల్, తొటపల్లి శ్రీను, గమ్మడవెళ్లి జనార్ధన్, ముశిని శేఖర్ యాదవ్, వరికుప్పల పాండు, వస్కుల శ్రీను, వస్కుల కాశయ్య, బావండ్ల దుర్గయ్య, మాడ్గుల యాదగిరి, అల్గుల సైదిరెడ్డి, తొటపల్లి కృష్ణ, తోటపల్లి కిరణ్, కొడిదాల శ్రీను, బీఆర్ఎస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు కళమ్మ, పట్టణ అధ్యక్షురాలు పద్మ, జాగాటి శ్రీను పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం

మాల్: మండలంలోని బట్టుగూడెం, బద్దవారిగూడెంలో వింజమూర్ సర్పంచ్ దండేటి కారు లలితబాయి మోహన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ప్రచారంలో దండేటి కారు విజయ ప్రసాద్, ఆరెకంటి రాధాకృష్ణ, జంగయ్య, మురళి, రాములు, శంకర్ ఉన్నారు.

### కాంగ్రెస్ నాయకులను తరిమికొట్టాలి

గుడిపల్లి : ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులను తరిమికొట్టి బీఆర్ఎస్‌కు అధికారం కట్టబెట్టాలంటూ బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. గుడిపల్లిలోని 2, 4వ వార్డులో సర్పంచ్ శీలం శేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీ అర్వపల్లి నర్సింహాసరిత ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను గెలిపించాలని కోరారు. నాయకులు చంద్రారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, సొనగంటి రవి, రమేశ్, వెంకటయ్య, నరసింహ పాల్గొన్నారు.


కొండమల్లేపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

### కార్మిక సంఘం ఆధ్వర్యంలో...

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని కోదండాపురం రిజర్వాయర్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్ గెలుపు కోసం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్లపల్లి కృష్ణ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే హితంగా పాలన సాగిస్తున్న బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. నసర్లపల్లి, గొడుకొండ్ల రిజర్వాయర్లలో కూడా బీఆర్ఎస్ అభ్యర్థి రవీంద్రకుమార్ గెలుపునకు తీర్మానించారు. కోదండాపురం ఇన్‌చార్జి కొండల్, నాగరాజు, నాగయ్య, గోవర్ధన్, పరమేశ్, లక్ష్మయ్య, లవకుమార్ పాల్గొన్నారు.


మాల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


గుడిపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


పెద్దఅడిశర్లపల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న కోదండాపురం రిజర్వాయర్ కార్మిక సంఘం నాయకులు